డిప్యూటీ సిఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి-పిఠాపురం

ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ శుక్రవారం నియోజకవర్గ పర్యటన నేపథ్యంలో గురువారం కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్, ఎస్‌పి విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, ట్రైనీ కలెక్టర్ హెచ్‌ఎస్ భావన, ఇతర ప్రజాప్రతినిధులు కలిసి పరిశీలించారు. మంత్రి పవన్ కల్యాణ్ పర్యట ఏర్పాట్లను జనసేన నాయకులు మర్రెడ్డి శ్రీనివాసు, వివిధ శాఖల అధికారులతో కలిసి చర్చించారు. ఆయన పర్యటించే గ్రామాల్లో ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. కుమారపురం గ్రామం కష్ణుడి గుడి వద్ద మినీ గోకులం, పాత బస్టాండ్ వద్ద ఉన్న మున్సిపల్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన సభ వేదిక వద్ద స్టాల్స్ ఇతర ఏర్పాట్లను పరిశీలించారు.

పశుగ్రాసానికి తప్పని తిప్పలు

- యంత్రాల కోతలతో పశుగ్రాసం మృగ్యం
- ఎండు గడ్డి కొరతతో ఇబ్బందులు
- పశుగ్రాస పథకాలను మరచిన ప్రభుత్వం
- పోషణ భారంగా ఉందన్న పాడి రైతులు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

జిల్లాలో పశుగ్రాసం కొరత తీవ్రంగా వేధిస్తోంది. వాతావరణ పరిస్థితులు అనుకూలించక రైతులు యంత్రాల సాయంతోనే వరి కోతలు కోస్తున్నారు. దీంతో ఎండు గడ్డికి తీవ్ర కొరత ఏర్పడింది. మరోవైపు పశుగ్రాస పథకాలు ఒక్కటి కూడా అమలు కావడం లేదు. ఈ నేపథ్యంలో పశువులు పశుగ్రాసం కోసం అల్లాడుతున్న పరిస్థితులు ఏర్పడ్డాయి. పాడి రైతులు పశువులకు మేత పెట్టలేక అమ్ముకోవాల్సిన దుస్థితి నెలకొంది.

యంత్రాలతో కోతలు తప్పని తిప్పలు

పశుసంవర్ధక శాఖ లెక్కల ప్రకారం కాకినాడ జిల్లాలో 76,502 ఆవులు, 2,82,273 గేదెలు, 1,01,870 గొర్రెలు, 1,41,229 మేకలు ఉన్నాయి. ఆవులు, గేదెలకు రోజుకు 2 వేల మెట్రిక్ టన్నుల ఎండుగడ్డి అవసరం ఉంటుందని అంచనా. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ చివరి దశలో ఉంది. యంత్రాల ద్వారా వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. తరచూ వాతావరణంలో వస్తున్న మార్పులు వల్ల రైతులు యంత్రాలను ఆశ్రయించక తప్పడం లేదు. దీంతో పశువులకు ఎండు గడ్డి కొరత తీవ్రంగా కనిపిస్తోంది. మరోవైపు పంట పొలాలను రొయ్యల, చేపల చెరువులుగా, రియల్ ఎస్టేట్ వ్యాపారాలకు మార్చేస్తున్నారు. ఈ కారణంగా కూడా పశుగ్రాసం కొరత తీవ్రంగా వేధిస్తోంది.

పశుగ్రాస పథకాలు దూరం

గత టిడిపి ప్రభుత్వ హయాంలో అమలు చేసిన ఊరూరా పశుగ్రాసం పథకాన్ని వైసిపి ప్రభుత్వం అటకెక్కించింది. ఎకరా కౌలు భూమికి రూ.25 వేలతో పాటు పచ్చగడ్డి పెంచుకోవడానికి, ఎరువులకు మరో రూ.20 వేలు ఇచ్చేవారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకాన్ని పూర్తిగా నిలిపివేశారు. ఈ పథకంలో మార్పులు చేసి 25 సెంట్ల భూమి కనిష్ఠంగా, 2.5 ఎకరాలు గరిష్ఠంగా సొంత భూమి కలిగి ఉన్న రైతులకు పశు గ్రాసం పెంపకానికి చేయూత ఇవ్వాలని గత ప్రభుత్వం భావించినప్పటికీ ఆచరణకు రాలేదు. దీంతో పాడి రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చింది. పశువులను పోషించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. పాడి పశువులకు సబ్సిడీపై లేదా ఫ్యాక్టరీలో తయారీ ధరకు రైతులకు దాణా సరఫరా చేసినప్పటికీ అరకొరగానే ఈ కార్యక్రమం సాగింది. రైతు భరోసా కేంద్రాల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి పాడి పశువులకు దాణా అందించే కార్యక్రమాన్ని అమలు చేసినా రాజకీయ గ్రహణంతో చాలా మందికి అక్కరకు రాకుండా పోయింది. యంత్రాల ద్వారా కోతలు పూర్తి చేస్తుండడం వల్ల ఎండుగడ్డికి గడ్డు కాలం ఏర్పడింది. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వంలో మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు వ్యవహరిస్తున్న నేపథ్యంలో పశుగ్రాస పథకాలను తిరిగి పునరుద్ధరించాలని పాడి రైతులు కోరుతున్నారు.

పెరిగిన వరి గడ్డి ధరలు

వరిగడ్డి ధరలు భారీగా పెరిగాయి. ట్రాక్టర్ వరిగడ్డి ధర రూ.10 నుంచి రూ.12 వేలకు చేరింది. కొనుగోలుకు ఇతర ప్రాంతాల నుంచి వస్తున్న రైతులు నేరుగా పొలాల్లోనే వరిగడ్డిని కొనుగోలు చేసి ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు. దీంతో స్థానికంగా గడ్డికి డిమాండ్ బాగా పెరిగింది. పశుగ్రాసం కొరత ఎక్కువగా ఉంటున్న నేపథ్యంలో మేత దొరకడం కష్టంగా మారిందని పలువురు పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

యంత్రాలు వచ్చాక గడ్డికి ఇబ్బందులు

యంత్రాలు వచ్చాక పశు గ్రాసానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. గతంలో కోతలు కోసి కుప్పలుగా వేసే వాళ్ళం. దీంతో పశు గ్రాసానికి ఇబ్బందులు ఉండేవి కావు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది కాబట్టి పశుగ్రాస పథకాలను తిరిగి పునరుద్ధరించి అమలు చేయాలి.

- గొల్లపల్లి బుల్లబ్బాయి, పాడి రైతు, మల్లేపల్లి, గండేపల్లి మండలం.

పశుగ్రాసం ప్రభుత్వమే అందజేయాలి

వాతావరణం అనుకూలించకపోవడంతో ప్రస్తుతం అన్నిచోట్లా యంత్రాల ద్వారా కోతలు జరుగుతున్నాయి. ఎండు గడ్డి దొరకడం కష్టంగా మారింది. కావున ప్రభుత్వం పశుగ్రాస పథకాలను అమలు చేయాలి. సబ్సిడీపై పూర్తిస్థాయిలో మేత పంపిణీ చేయాలి.

- యర్రంనీడి సూర్యనారాయణ,పాడి రైతు, కరప.

కాకినాడలో రాఘవమ్మకు నివాళి అర్పిస్తున్న నాయకులు

రాఘవమ్మ సేవలు చిరస్మరణీయం

ఇటీవల మృతి చెందిన సిపిఎం నాయకురాలు కుడుపూడి రాఘవమ్మకు పలుచోట్ల పార్టీ నాయకులు గురువారం ఘనంగా నివాళు లర్పించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

కాకినాడ సిపిఎం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కమిటీ సభ్యురాలిగా కుడుపూడి రాఘవమ్మ చేసిన సేవలు చిరస్మరణీయమని పార్టీ జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు కొనియాడారు. సుందరయ్య భవన్‌లో పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాఘవమ్మ సంతాపసభ నిర్వహించారు. పార్టీ జిల్లా సీనియర్ నేత దువ్వా శేషబాబ్జీ అధ్యక్షతన జరిగిన ఈ సభలో తొలుత కరణం ప్రసాదరావు, జి.బేబిరాణి రాఘవమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు మాట్లాడుతూ మహిళా సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల కార్యాచరణలో రాఘవమ్మ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంఓల సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కెఎస్.శ్రీనివాస్, కోనేటి రాజు, వల్లు రాజు బాబు, కుంచే మణి, సిహెచ్.రాజ్‌కుమార్, నగర కన్వీనర్ పలివెల వీరబాబు, సభ్యులు కె. సత్తిరాజు, మలకా వెంకట రమణ, సిహెచ్.అజయ్ కుమార్, టి.రాజా, పి.రామకష్ణ, చంద్రమళ్ల పద్మ, మేడిశెట్టి వెంకటరమణ, ఎం.హరనాథ్, కె.వీరబాబు, కె.సింహాచలం, జి.భూలక్ష్మి, సంజయ్, విపిన్ కుమార్ పాల్గొన్నారు.

సామర్లకోట రాఘవమ్మ మృతి శ్రామిక వర్గాలకు తీరని లోటని సిపిఎం నాయకుడు కరణం ఏడుకొండలు ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. క్రమశిక్షణతో ఎలా ఉండాలని ఆమెను చూసి తాము నేర్చుకున్నామన్నారు.

పెద్దాపురం స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో దారపు రెడ్డి కృష్ణ అధ్యక్షతన రాఘవమ్మ సంస్మరణ సభలో సిపిఎం మండల కార్యదర్శి దారపు రెడ్డి క్రాంతి కుమార్ మాట్లాడారు. తొలుత ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు దారపురెడ్డి సత్యనారాయణ, రొంగల వీర్రాజు, సుబ్బలక్ష్మి, దారపురెడ్డి కృష్ణ, గడిగట్ల సత్తిబాబు, గరగపాటి పెంటయ్య, నెక్కల నరసింహమూర్తి, కూనిరెడ్డి అరుణ, చల్లా విశ్వనాథం, సిరపరపు శ్రీనివాస్, యాసలపు రమేష్, పి.సత్య పాల్గొన్నారు.

55వ రోజుకు జీడిపిక్కల ఫ్యాక్టరీ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-ఏలేశ్వరం

మండలంలోని చిన్నింపేట జీడిపిక్కల యాజమాన్యం అర్ధాంతరంగా మూసివేయడంతో రోడ్డున పడ్డ కార్మికులు చేపట్టిన ఆందోళన గురువారానికి 55వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు రొంగల ఈశ్వరరావు మాట్లాడుతూ 55 రోజులుగా కార్మికులు అనేక విధాల ఆందోళన చేస్తున్నా ప్రజాప్రతినిధులకు, యాజమాన్యానికి చీమ కుట్టినట్టు లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలు సైతం కార్మికుల బాధలను అర్థం చేసుకోకపోవడం దురదష్టకరమన్నారు. అనిశెట్టి వీరబాబు, చక్రధర్, గోవిందు, ధర్మాజీ, బి.ఆది, ఎం.కాంతారావు రామదుర్గ, జయలక్ష్మి, అన్నపూర్ణ, శివలక్ష్మి, పాపారత్నం, చంటి, వరలక్ష్మి ఉన్నారు.

సకాలంలో చెత్త సేకరణ పూర్తి చేయాలి

ప్రజాశక్తి-కాకినాడ

పారిశుధ్య నిర్వహణ విషయంలో ప్రత్యేక చర్యలు చేపట్టాలని, సకాలంలో చెత్త సేకరణ పూర్తి చేయాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన సూచించారు. పారిశుధ్య తనిఖీల్లో భాగంగా గురువారం తెల్లవారు జామునే తీవ్రమైన మంచులో కమిషనర్ భావన పర్యటించారు. నగరంలోని గాంధీనగర్ ప్రాంతంలోని గాంధీ పార్కు, రైతు బజార్, సుబ్బయ్య హోటల్ రోడ్డు తదితర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. ఇంటింటా చెత్త సేకరణ తీరును గమనించారు. చెత్త సేకరణపై అక్కడ ఉన్న సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అపార్టుమెంట్ల నుంచి చెత్త సేకరణపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఒ డాక్టర్ పథ్వీచరణ్ ఉన్నారు.

పారిశుధ్య పనులను తనిఖీ చేస్తున్న కమిషనర్

అధికారులతో సమీక్షిస్తున్న ఆర్‌డిఒ ఎస్.మల్లిబాబు

కోడి పందేలు, జూద క్రీడలపై నిషేధం

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడ రెవెన్యూ డివిజన్ పరిధిలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నిర్వహించే కోడిపందేలు ఇతర జూద క్రీడలపై నిషేధం విధిస్తున్నామని కాకినాడ ఆర్‌డిఒ ఎస్.మల్లిబాబు తెలిపారు. గురువారం మల్లిబాబు అధ్యక్షతన ఆయన కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. రాబోయే సంప్రదాయ సంక్రాంతి పండగల నేపథ్యంలో కోడిపందేలు, జూద క్రీడల నిషేధాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి తీసుకునే చర్యలపై చర్చించారు. హైకోర్టు ఆదేశాల మేరకు రాబోయే సంక్రాంతి పండుగ సీజన్‌లో కోడిపందేల నిషేధాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి మండల స్థాయిలో సంయుక్త తనిఖీ బందాల ఏర్పాటు చేయాలని సూచించారు. పోలీసు, స్వయం సహాయక బందాలను, మహిళా పోలీసు, విఆర్ఒ, పంచాయతీ సెక్రటరీలను, వాలంటీర్లను సమన్వయం చేసుకుని విస్తత ప్రచారం చేయాలన్నారు. పోలీసు, రెవెన్యూ, ఇతర శాఖల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో సంక్రాంతి పండుగను నిర్వహించుకోవాలని తెలిపారు.

ఉత్సాహంగా ఆదిత్య కలర్స్ యూత్ ఫెస్ట్

ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీలో కలర్స్ 2025 యువజనోత్సవాలు గురువారం ఎంతో ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి అధ్యక్షతన ముఖ్య అతిథులుగా జెఎన్‌టియుకె రెక్టార్ డాక్టర్ కెవి.రమణారావు, గౌరవ అతిథిగా ఐక్వర్రా ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ ఎల్ఎల్‌సి ఫౌండర్ అండ్ వైస్ ప్రెసిడెంట్ వెంకట్ మాచవోలు పాల్గొన్నారు. యూనివర్సిటీ విసి డాక్టర్ ఎంబి.శ్రీనివాస్, డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో విద్యార్థుల నృత్యాలు ఎంతో అలరించాయి. బెలూన్‌లు ఎగరవేసి యువజనోత్సవాలు ప్రారంభించారు. విద్యార్థులతో ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్స్, జెయింట్ వీల్, కొలంబస్, బ్రేక్ డాన్స్ వంటి వినోదభరిత వాతావరణంతో ఆదిత్య క్యాంపస్ అంతా పండుగ వాతావరణం సంతరించుకుంది. ఈ సందర్భంగా డాక్టర్ సతీష్ రెడ్డి స్థానిక పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తొమ్మిదేళ్ల విరామం తర్వాత ఆదిత్య కలర్స్ నిర్వహించినట్టు తెలిపారు. సుమారు 50,000 మంది పాల్గొంటారనే అంచనాలతో ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా సెక్యూరిటీ సిబ్బంది, సిసి కెమేరాలతో పర్యవేక్షణ రవాణా సౌకర్యాలు, భోజన వసతులు సమకూరుస్తున్నట్టు తెలిపారు.

యూత్ ఫెస్టివల్‌ను ప్రారంభిస్తున్న సతీష్ రెడ్డి

ఘనంగా సంక్రాంతి ఉత్సవాలు

పలుచోట్ల గురువారం సంక్రాంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.

ప్రజాశక్తి-కాకినాడ, కరప

సంక్రాంతి సంప్రదాయ పండగ అని ఎమ్ఎస్ఎన్ చారిటీస్ ఇఒ, కరస్పాండెంట్ కె.విజయలక్ష్మి అన్నారు. కాకినాడలోని జగన్నాథపురం చారిటీస్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ వస్త్రాలను ధరించి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలు, కబడ్డీ, పతంగుల పోటీలు, సంప్రదాయ వంటకాల ప్రదర్శన, భోగి మంటలు వేశారు. విద్యార్థుల నిర్వహించిన కోలాటం అందరినీ అలరించింది. పాఠశాల హెచ్‌ఎం ఎంఎస్.సుబ్రహ్మణ్యం, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ జి.సాయినంద కుమార్, వైస్ చైర్మన్ లావణ్య, ఉపాధ్యాయులు ఎంవిఎస్.రామకృష్ణ, కేసరి శ్రీనివాసరావు, శ్రీహరిరావు నాయుడు పాల్గొన్నారు.

కాకినాడ తెలుగు వారి సంస్కతీ సంప్రదాయాలకు సంక్రాంతి నిదర్శనమని శ్రీఅగస్త్య విద్యాసంస్థల డైరెక్టర్, సీనియర్ ఫిజిక్స్ ఫ్యాకల్టీ దొడ్డిపట్ల నాగేశ్వరరావు (డిఎన్‌ఆర్) తెలిపారు. కాకినాడ శాంతినగర్‌లోని శ్రీఅగస్త్య వశిష్ట క్యాంపస్‌లో సాయంత్రం వరకు సంక్రాంతి సంబరాలు ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ ఉత్సవాలను ప్రారంభించిన డిఎన్‌ఆర్ మాట్లాడుతూ తెలుగువారి సంస్కతీ సంప్రదాయాల్లో భాగమైన సంక్రాంతి విశిష్టతను, తెలుగు వారి సాంప్రదాయాలను పిల్లలకు తెలియజేయడానికి ఈ సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. రంగవల్లులు, సంక్రాంతి పిండి వంటలు, గాలిపటాల పోటీలు భోగి మంటలు వంటివి నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీఅగస్త్య వశిష్ట క్యాంపస్ ప్రిన్సిపల్ పద్మజ, వైస్ ప్రిన్సిపల్ లక్ష్మి, మ్యాథ్స్ ఫ్యాకల్టీ శ్రీపల్లవి పాల్గొన్నారు.

కరప పెద్దాపురప్పాడు హైస్కూల్లో సంక్రాంతి సంబరాలు నిర్వహించినట్లు హెచ్‌ఎం ఎస్ఎస్.శ్రీనివాసరావు తెలిపారు. గురువారం ఉదయం అట్టహాసంగా నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొన్నారు. మహిళలు ఉత్సాహంగా ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. భోగి మంటలు, పొంగలి, సంప్రదాయ సంక్రాంతి ఉత్సవాలు ఏ విధంగా జరుగుతాయో ఉపాధ్యాయులు పిల్లలందరికీ తెలియపరుస్తూ సంబరాలు నిర్వహించారు గ్రామ సర్పంచ్ బిరుదా సరస్వతి, ఎంపిటిసి పబ్బినీడి పద్మావతి, బండా సూర్యనారాయణ, విద్యా కమిటీ చైర్మన్ ఏళ్ల నాగమణి పాల్గొన్నారు.

పిఠాపురం స్థానిక ది హార్వెస్ట్ కాన్సెప్ట్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఆయా పాఠశాలలను విద్యార్థులు హరిదాసు, రైతు, శోదమ్మ, వేషధారణలో అలరించారు. స్కూల్ కరస్పాండెంట్‌లు సత్యమోహన్ రెడ్డి, సత్యానంద రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అనిల్ రవీంద్ర పాల్గొన్నారు.

కాకినాడ శ్రీఅగస్త్య విద్యా సంస్థల్లో సంక్రాంతి ఉత్సవాలు

యువతను క్రీడల్లో ప్రోత్సహించాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

యువత వివిధ క్రీడల్లో రాణించేలా తల్లిదండ్రులు, టపాధ్యాయులు ప్రోత్సహించాలని మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు అన్నారు. జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక మహారాణి కళాశాలలో గురువారం నిర్వహించిన వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సభకు అధ్యక్షత వహించిన డిఎస్‌పి శ్రీహరి రాజు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి క్రీడల్లో పాల్గొనటం వల్ల శారీరక దారుఢ్యంతో పాటు మానసిక వికాసం సిద్ధిస్తుందన్నారు. క్రీడా పోటీలు ముగిసిన అనంతరం సాయంత్రం సిఐ టి.క్రాంతి కుమార్ అధ్యక్షతన జరిగిన బహుమతి ప్రదానోత్సవ సభలో కుడా చైర్మన్ తుమ్మల బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సంక్రాంతి పర్వదినాలలో యువతను క్రీడా పోటీల్లో, సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలన్నారు. సిఐ క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఈ పోటీల్లో పెద్దాపురం మండల పరిధిలోని ఆర్‌బి.పట్నం, కట్టమూరు, కాండ్రకోట, వడ్లమూరు, చదలాడ, చంద్రమాంపల్లి, లూథరన్ హైస్కూల్స్ విద్యార్థులు పాల్గొని తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించారన్నారు.

కార్టూ'నిజం'

దళితుల శ్మశాన వాటికను పరిరక్షించాలి

ప్రజాశక్తి-గొల్లప్రోలు

గొల్లప్రోలు పట్టణంలో దళితులు ఉపయోగించే శ్మశాన వాటికలో డంపింగ్ చెత్త తొలగించాలని కోరుతూ దళితులు పెద్ద ఎత్తున గురువారం ప్రదర్శన నిర్వహించారు. తహశీల్దారు కార్యాలయం వద్దకు చేరుకుని రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. రంగప్పచెరువును ఆనుకుని ఉన్న దళితుల శ్మశాన భూమి ఆక్రమణలకు గురవుతోందని దళిత సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గొల్లప్రోలు మెయిన్ రోడ్, తహశీల్దారు కార్యాలయం ఎదురుగా భారీ ధర్నా రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు కాకాడ నూకరాజు, జిల్లా నాయకులు అనంతరాజు, పిల్ల బాల రామ్ వెంకటరమణ, దేవరపు సురేష్ మాట్లాడారు. పంచాయతీ అధికారులు శ్మశాన భూమిని డంపింగ్ యార్డ్‌కు వాడుకుంటున్నారని, ప్రభుత్వం వెంటనే చెత్తను తక్షణమే తొలగించి అభివృద్ధి చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు నీకూరి ప్రసాద్, తాతపూడి సాల్మన్ రాజ్, నగర పంచాయతీ వైస్ చైర్‌పర్సన్ గంధం నాగేశ్వరావు, కౌన్సిలర్ బెందుకుర్తి రాంబాబు, ఇరుగుల ఏసు పాల్గొన్నారు.

గొల్లప్రోలులో ర్యాలీ నిర్వహిస్తున్న దళితులు

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - సామర్లకోట

మాధవపట్టణం, వికె.రాయపురం, మామిళ్లదొడ్డి, బోయినపూడి, హుస్సేన్‌పురం, వేట్లపాలెం, రామేశ్వరం గ్రామాలకు శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతున్నట్టు ట్రాన్స్‌కో ఇఇ ఎవిఎన్‌డిఎస్ ప్రభాకర్ తెలిపారు. మాధవపట్నం, వేట్లపాలెం, హుస్సేన్‌పురంలోని11 కెవి ఫీడర్ల పరిధిలో ట్రీ ట్రిమ్మింగ్, నిర్వహణ పనుల కారణంగా శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఆయా గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేత జరుగుతున్నట్టు తెలిపారు.

క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదగాలి

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

గ్రామీణ క్రీడాకారులు తమ ప్రతిభను మెరుగు పరుచుకుని జాతీ స్థాయికి ఎదగాలని ప్రత్తిపాడు సిఐ సూర్య అప్పారావు తెలిపారు. ప్రత్తిపాడు హైస్కూల్లో పోలీసు శాఖ నిర్వహించిన గ్రామీణ సంక్రాంతి సంప్రదాయ క్రీడలు రెండో రోజుతో గురువారం ముగిశాయి. సిఐ సూర్య అప్పారావు మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా గ్రామాల్లో ప్రజలందరూ సుఖసంతోషాలతో పండగను జరుపుకోవాలన్నారు.

సర్వీస్ ప్రొవైడర్ల గుర్తింపు మేళా

ప్రజాశక్తి-గొల్లప్రోలు

గొల్లప్రోలు నగర పంచాయతీ మెప్మా విభాగం ఆధ్వర్యంలో గురువారం సర్వీస్ ప్రొవైడర్ల గుర్తింపు మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా కాకినాడ మెప్మా విభాగం నుండి వచ్చిన మంగాదేవి సర్వీస్ ప్రొవైడింగ్ గురించి వివరించారు సర్వీస్ ప్రొవైడర్ల గుర్తింపు ద్వారా రిఫ్రిజిరేటర్, వాషింగ్ మిషన్, వాటర్ ప్యూరిఫైర్ రిపేర్ చేయడం వృత్తి సంబంధ సేవలు వడ్రంగం, ప్లంబింగ్ విద్యుత్, బ్యూటీషియన్ వంటి సేవలను గుర్తించి వారికి హోమ్ ట్రయాంగిల్ యాప్ సేవలపై అవగాహన కల్పించారు. ఈ సర్వీస్ ప్రొవైడర్ల మేళాల్లో 62 మంది పాల్గొన్నట్టు పట్టణ మెప్మా అధికారి భారతి తెలిపారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి -తాళ్లరేవు

తాళ్లరేవు పంచాయితీ పారిశుధ్య కార్మికులకు సర్పంచ్ రెడ్డి అరుణ సుహాసినీదేవి ఆధ్వర్యంలో గురువారం నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. పురుష కార్మికులకు రెండు జతల దుస్తులు, మహిళా కార్మికులకు చీరలు అందజేశారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి సందర్భంగా పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు అందజేస్తున్నట్టు పంచాయతీ కార్యదర్శి నున్న శంకర్ నారాయణ తెలిపారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి కృషి చేస్తున్న కార్మికులను గౌరవించడం అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పెన్నాడ వేణు, చిక్కం సత్తిబాబు, కడమాటి భారతీ లక్ష్మి, టేకుమూడి రాంబాబు, పేరుమళ్ల సాయిబాబా, గీసాల సత్తిబాబు, నేడిమిల్లి లోవరాజు, పాలెపు సత్యవతి, రచ్చరాజు, కుడుపూడి దేవి, నాయకులు రెడ్డి రెడ్డిబాబు, విత్తనాల రామకృష్ణ, కుడుపూడి దుర్గారావు, కాంద్రేగుల శ్రీను, సచివాలయ కార్యదర్శి మేడిశెట్టి వేణుగోపాల్ పాల్గొన్నారు.

కార్మికులకు వస్త్రాలు పంపిణీ చేస్తున్న సర్పంచ్

మృతుల కుటుంబాలకు పరిహారం ఇవ్వాలి

ప్రజాశక్తి- తాళ్లరేవు

పాలకులు, అధికారుల నిర్లక్ష్యం కారణంగా తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి)లో జరిగిన తొక్కిసలాటలో మృతి చెందిన కుటుంబాలకు రూ.1 కోటి చెప్పున పరిహారం ఇవ్వాలని ముమ్మిడివరం మాజీ ఎంఎల్ఎ పొన్నాడ సతీష్ కుమార్ డిమాండ్ చేశారు. మండలంలోని నీలపల్లిలో ఆయన గురువారం విలేకరులతో మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేని విధంగా టిటిడిలో ఘోరమైన సంఘటన జరగడం ప్రభుత్వ నిర్లక్ష్యమేనన్నారు. పండగ పర్వదినాన ముందు చూపు చర్యలు లేకుండా చేయడం వల్లే ఇది జరిగిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా స్వామి వారి భక్తులు వచ్చే దేవస్థానంలో ఇలా జరగడం తిరుమల ప్రతిష్టను మసకబారుస్తుందన్నారు. ఆయన వెంట వైసిపి మండల అధ్యక్షులు కాదా గోవింద కుమార్, విశ్రాంత జెడి పెట్ల సూర్యనారాయణ రాజు, నాయకులు రెడ్డి సతీష్, కట్టా దుర్గారావు, రెడ్డి నాగు, శాంతకుమారి, రేవు నాగేశ్వరరావు, పలివెల రాజు, దడాల జగదీశ్వరరావు, పేర్ని ఆదినారాయణ మూర్తి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంఎల్ఎ పొన్నాడ

నేరాలు ఘోరాలు

పాత్రికేయుడు ఆత్మహత్యా యత్నం

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట భీమేశ్వరాలయం కొత్త వంతెన పైనుంచి గోదావరి కాలువలో దూకి పెదపూడి మండలానికి చెందిన పాత్రికేయుడు షేక్ సలీం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. గురువారం రాత్రి 7 గంటల ప్రాంతంలో స్థానిక రైల్వే గేట్ సమీపంలో ఉన్న భీమేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే వంతెన పైనుంచి గోదావరి కాలువలో దూకి ఆత్మహత్యా యత్నంకు పాల్పడగా పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. పెదపూడి గ్రామానికి చెందిన షేక్ సలీం పలు పత్రికలతో పాటు పలు మీడియా ఛానళ్లలో పని చేశారు. కొంతకాలం పాటు సలీం సామర్లకోట పట్నంలోని ఇస్మాయిల్ నగర్‌లో నివసించారు. కుటుంబ సమస్యల నేపథ్యంలో సలీం ఆత్మహత్యా యత్నానికి పాల్పడినట్టు తెలుస్తోంది. సిఐ కీష్ణ భగవాన్ సంఘటనా స్థలానికి చేరుకొని గజ ఈత గాళ్ళతో గాలింపు చర్యలు చేపట్టారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధునికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట రైల్వే ఓవర్ బ్రిడ్జిపై మోపెడ్‌ను ఆయిల్ ట్యాంకర్ ఢీకొన్న సంఘటనలో గురువారం ఒక వృద్ధునికి తీవ్ర గాయాలయ్యాయి. సామర్లకోట నుంచి బైకుపై ఉండూరు వెళతున్న లక్ష్మణరావును రాజమహేంద్రవరం వైపు నుంచి కాకినాడ వెళుతున్న ఆయిల్ ట్యాంకర్ రైల్వే ఓవర్ బ్రిడ్జిపై ఢీకొంది. లక్షణరావు కాలుకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఆయనను చికిత్స నిమిత్తం సామర్లకోట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

యువకుడి ఆత్మహత్య

ప్రజాశక్తి - కాజులూరు

ఉరేసుకుని ఒక యువకుడు యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన పల్లిపాలెంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. పిల్లి మధు సాయి చంద్రశేఖర్ (25) అమ్మమ్మ ఇంటి వద్ద ఉంటున్నాడు. బుధవారం రాత్రి 9 గంటల సమయంలో గదిలోకి వెళ్లి ఉరేసుకోగా అమ్మమ్మ గమనించి స్థానికులను పిలిచారు. దూలానికి వేలాడుతున్న చంద్రశేఖర్‌ను కిందకి దింపగా అపస్మారక స్థితిలో ఉండగా కుటుంబ సభ్యులు కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. చంద్రశేఖర్ సోదరి దుర్గా మల్లేశ్వరి ఫిర్యాదు మేరకు గొల్లపాలెం ఎస్ఐ మోహన్ కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

గడ్డి మందు తాగిన వివాహిత మృతి

ప్రజాశక్తి-గొల్లప్రోలు

భర్తతో గొడవపడి గడ్డి మందు తాగిన భార్య చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో గురువారం మృతి చెందింది. మండలంలోని చిన జగ్గంపేటకు చెందిన సత్తెనపల్లి తలుపులమ్మ (49) భర్త చంటబ్బాయి గొడవపడ్డారు. దీంతో తలుపులమ్మ గడ్డి మందు తాగి ఆత్మహతాయ ప్రయత్నం చేసింది వెంటనే కాకినాడ జిజిహెచ్ తరలించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి బుధవారం రాత్రి మృతి చెందింది. ఎస్ఐ ఎన్.రామకృష్ణ కేసు దర్యాప్తు చేసినట్టు తెలిపారు.

గోనె సంచుల గొడౌన్ దగ్ధం

ప్రజాశక్తి - బిక్కవోలు

పందలపాక గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా గోనె సంచుల గొడౌన్ దగ్ధమైంది. గురువారం గొడౌన్ నుంచి మంటల చెలరేగడంతో స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఫైర్ సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని మంటలు అదుపు చేశారు. సుమారు రూ.2లక్షల ఆస్తి నష్టం ఉంటుందని ఎస్ఎఫ్ఒ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. స్థానిక ఎంఎల్ఎ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. యజమానిని పరామర్శించారు.

మాజీ ఎంఎల్ఎ పొన్నాడ పరామర్శ

ప్రజాశక్తి- తాళ్లరేవు

మండలంలోని నీలపల్లిలో వైసిపి నాయకులు పలివెల కొండను ముమ్మిడివరం మాజీ ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ గురువారం పరామర్శించారు. ఇటీవల కొండ కుమారుడు పలివెల శ్రీనివాస్ (32) అనారోగ్యంతో మృతి చెందారు. తీవ్ర విషాదంలో ఉన్న కొండను పొన్నాడతో పాటు వైసిపి నాయకులు కలిసి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కాదా గోవింద కుమార్, పెట్ల సూర్యనారాయణ రాజు, రెడ్డి నాగు, రేవు నాగేశ్వరరావు, దడాల జగదీష్, పేర్ని ఆదినారాయణ మూర్తి, పలివెల రాజు, రెడ్డి సతీష్, మోకా మధుబాబు, గునిపే విష్ణు, పెట్ల శాంత కుమారి తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి రూ.10 లక్షల సాయం

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లిలోని అవంతి కంపెనీలో పని చేస్తూ, ఆకస్మిక మరణం చెందిన ప్రత్తిపాడు మండలం ఏలూరు గ్రామానికి చెందిన జామి మహాలక్ష్మి కుటుంబ సభ్యులను ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ పరామర్శించారు. మృతుల కుటుంబానికి అవంతి కంపెనీ ఇచ్చిన రూ.10 లక్షల చెక్కును ఎంఎల్ఎ అందజేశారు. ఆమె మాట్లాడుతూ పిల్లల చదువుకు కంపెనీ వారు ఆర్థిక సాయం అందించడమే కాక మృతురాలి భర్తకి ఉద్యోగం కూడా ఇచ్చేలా యాజమాన్యంతో మాట్లాడానని పేర్కొన్నారు. పిల్లల చదువు కోసం అవంతి కంపెనీ వారిచ్చే నెలవారి ఆర్థిక సాయాన్ని వారి చదువులకే వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రొంగల సత్యనారాయణ, జామి మాణిక్యం, కొట్టేటి అబ్బులు, జువ్విన తిరుపతిరావు పాల్గొన్నారు.

అక్రమ మద్యం అడ్డుకట్టకు చర్యలు

ప్రజాశక్తి- తాళ్లరేవు

పుదుచ్చేరి యానాం నుంచి వస్తున్న అక్రమ మద్యానికి అడ్డుకట్ట వేసేందుకు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ అన్నారు. గురువారం తాళ్లరేవు మండలం సుంకరపాలెం, జార్జిపేట వై.జంక్షన్ చెకపోస్ట్ వద్ద విలేకరులతో మాట్లాడారు. ఈ తనిఖీల్లో ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్‌కెఎస్‌కె.డివి ప్రసాద్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్లు వి.రేణుక, వివేక్ ఎక్సైజ్ సిఐ. కె.కోటేశ్వర్. బి.వెంకటలక్ష్మి, కోరంగి ఎస్ఐ పి.సత్యనారాయణ పాల్గొన్నారు.

క్రీడల ద్వారా బంగారు భవిష్యత్తు

ప్రజాశక్తి-ఏలేశ్వరం

క్రీడల ద్వారా ఆరోగ్యంతో పాటు బంగారు భవిష్యత్తు ఉంటుందని ప్రత్తిపాడు ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ అన్నారు. ౦ండు రోజులుగా పోలీస్ శాఖ నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో విద్యార్థులకు ఆమె గురువారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని, అల్లర్లకు అలజడులకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గొల్లపల్లి బుజ్జి, కౌన్సిలర్లు బొదిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి, పింద్రాల శ్రీను, యండగుండి నాగబాబు, కోణాల వెంకటరమణ, మాజీ జెడ్‌పిటిసి జ్యోతుల పెదబాబు, టిడిపి నాయకులు బస ప్రసాద్, మైరాల కనకారావు, మామిడి లలిత, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఉన్నారు.

నమస్తే పథకంలో పేర్ల నమోదుకు అవకాశం

ప్రజాశక్తి - పెద్దాపురం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నమస్తే పథకంలో పెద్దాపురం మున్సిపాలిటీ పరిధిలోని సెప్టిక్ ట్యాంక్ వర్కర్స్, భూగర్భ డ్రైనేజీ వర్కర్స్ ఈ నెల 10వ తేదీలోగా తమ పేర్లు నమోదు చేయించుకోవాలని మున్సిపల్ కమిషనర్ కెవి.పద్మావతి అన్నారు. గురువారం పెద్దాపురం పట్టణ పరిధిలో నమస్తే పథకం కార్యక్రమంపై అవగాహన కల్పించారు. సానిటరీ ఇన్స్పెక్టర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సదస్సులో ఆమె మాట్లాడుతూ సెప్టిక్ ట్యాంక్ వర్కర్స్, భూగర్భ డ్రైనేజీ వర్కర్స్ తమ పేర్లు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. వారికి పిపిఇ కిట్స్, ఆయుష్మాన్ భారత్ కార్డ్స్ అందిస్తారని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

జగ్గంపేట : మండలంలో శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఇఇ వీరభద్రరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజపూడి, కొత్తూరు, మల్లిశాల, వెంగయమ్మాపురం, గోవిందపురం, కృష్ణాపురం, సీతారామపురం, జగ్గంపేట జగనన్న కాలనీ, బాలాజీ రైస్ మిల్లుకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తామన్నారు.

మల్లాడి ఆరోపణలపై సిబిఐ విచారణకు సిద్ధం

ఎంఎల్ఎ శ్రీనివాస్

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రతినిధి తనపై ప్రజాఉత్సవాల బహిరంగ వేదికపై ఇష్టానుసారం ఆరోపణలు చేయడం అభ్యంతరకరమని వాటిపై సిబిఐ విచారణకు తాను సిద్ధమని ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పేర్కొన్నారు. గురువారం ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. హెచ్ఆర్ స్క్వేర్ క్లీనింగ్ సంస్థ ద్వారా తాను రూ.లక్షలు లబ్ధి పొందుతున్నానని మల్లాడి కష్ణారావుచేసిన ఆరోపణలు నిరాధారమన్నారు. అలాంటి వ్యాఖ్యలు ఆయన ఉపసంహరించుకోవాలని లేదంటే బహిరంగ వేదికపై చర్చించడానికి తాను సిద్ధమని మల్లాడి సిద్ధమా అని సవాల్ విసిరారు. తనపై నమ్మకంతో 28 ఏళ్ల చిన్నవయస్సులోనే తనను యానాం ప్రజలు ఎంఎల్ఏగా సిఎం రంగసామిపై గెలిపించారని, తాను ప్రజాసమస్యలపై పోరాడే వ్యక్తినని తెలిపారు. యానాం ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అనేక డిమాండ్లతో నిరవధిక నిరాహారదీక్ష చేసానన్నారు. సుమారు రూ.35 లక్షల ప్రజాధనాన్ని కేవలం మల్లాడిని పొగిడేందుకు ప్రజాఉత్సవాలకు ఉపయోగించారన్నారు. యానాం పూర్తిగా అభివద్ధి జరిగిపోయిందని కేవలం చిత్రాలను చూపిస్తున్నారని అసలు వాస్తవం వేరన్నారు. కనీసం ఇప్పటికీ వైద్యం, నాణ్యమైన విద్య అందని పరిస్థితుల్లో తాను వాటి కోసం పోరాడుతుంటే మల్లాడి అవేమి జరగకుండా అడ్డుకుంటున్నారన్నారు.

రీజెన్సీ విద్యాలయంలో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి - యానాం

కనుమరుగవుతున్న సంస్కృతీ సంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయాలనే సంకల్పంతో గురువారం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల హెచ్ఎం టివిఎస్-ఎస్వి.ప్రసాదరావు తెలిపారు. స్థానిక రీజెన్సీ హైస్కూల్ ప్రాంగణంలో సంక్రాంతి ఉత్సవాలు బొమ్మలకొలువు, రంగవల్లులు, గొబ్బెమ్మలు, భోగిమంట, హరిదాసులు, కోలాటాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాన్ని యుఎస్, యుకె, కెనడాలో ప్రముఖ వైద్యునిగా పనిచేస్తున్న డాక్టర్ కృష్ణ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారన్నారు. డాక్టర్ కృష్ణ రీజెన్సీ పాఠశాలను సందర్శించి పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానం కైవసం చేసుకున్న విద్యార్థులకు రూ.10 వేలు, రూ.6 వేలు, రూ.3 వేల నగదు పురస్కారాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్.వీరభద్రరావు పాల్గొన్నారు.

సంప్రదాయ దుస్తుల్లో రీజెన్సీ విద్యార్థులు

ఐజికి మొక్కను అందిస్తున్న నర్సరీ యజమాని

శివాంజనేయ నర్సరీని సందర్శించిన ఆర్‌పిఎఫ్ ఐజి

ప్రజాశక్తి- కడియం

మండలంలోని కడియపులంక శివాంజనేయ నర్సరీని గురువారం దక్షిణ మధ్య రైల్వే ఆర్‌పిఎఫ్ ఐజి అరోమా సింగ్‌ఠాకూర్ కుటుంబ సమేతంగా సందర్శించారు. ఈ సందర్భంగా నర్సరీ అసోసియేషన్ అధ్యక్షులు, నర్సరీ అధినేత మల్లు పొలరాజు మొక్కను అందజేసి స్వాగతం పలికారు. నర్సరీలో ఉన్న కొన్నిరకాల ఆయుర్వేద మొక్కల గురించి వారు అడిగి తెలుసుకున్నారు. ఆర్‌పిఎఫ్ అధికారి వల్లీశ్వర్ బాబూజీ, సీనియర్ కమాండర్ బి.సదయ్య ఆయన వెంట ఉన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి -దేవరపల్లి

ఇటీవల కాలంలో సుబ్బరాయపురం గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులను జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు పరామర్శించారు. మండల అధ్యక్షులు కాట్నం గణేష్, జనసేన నాయకుల ఆధ్వర్యంలో రూ.15వేల నగదు, 75 కేజీల బియ్యం, నిత్యావసర సరుకుల అందజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణంపాలెం సర్పంచ్ నాయుడు దుర్గాప్రసాద్, జనసేన నాయకులు పోసి వెంకటరత్నం, చాపల నాగరాజు, దాసరి శేషు, బల్లా రాము, గంటా సురేష్, పల్లంట్ల పాండు పాల్గొన్నారు.

మేడిచర్ల కుటుంబానికి మంత్రి పరామర్శ

ప్రజాశక్తి - పెరవలి

మండలంలోని మల్లేశ్వరం మాజీ ఉపసర్పంచ్ మేడిచర్ల భాస్కరసత్యనారాయణమూర్తి కుటుంబాన్ని మంత్రి కందుల దుర్గేష్ గురువారం పరామర్శించారు. ఇటీవల మేడిచర్ల బాపన్న మృతి చెందిన విషయం విదతమే. ఈ నేపథ్యంలో ఆయన కుటుంబాన్ని మంత్రి పరామర్శించి సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట టిడిపి, జనసేన మండల అధ్యక్షులు పిప్పర రవికుమార్, అతికాల రామకృష్ణమ్మ, మాజీ ఎంపిపి కోటిపల్లి మురళీకృష్ణ, ఎన్.శ్రీనివాస్, చక్రవర్తి తదితరులు ఉన్నారు.

మాలలపై కుట్రలను తిప్పికొట్టాలి

ప్రజాశక్తి - రాజానగరం

రాజ్యాంగానికి విరుద్ధంగా ఉన్న సుప్రీం కోర్టు తీర్పును సవాలు చేసి రాజకీయ కుట్రలను తిప్పికొట్టాలని మాజీ ఐఎఎస్ అధికారి పిఎస్ఎన్.మూర్తి మాలలకు పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ మేకల లక్ష్మీపతిరావు ఆధ్వర్యంలో రాజానగరం కాలనీలో మండల స్థాయి మాలల ఐక్య సమావేశం గురువారం జరిగింది. దీనిలో మండల నూతన స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభకు ముఖ్య అతిథులుగా అఖిల భారత మాల సంఘాల జెఎసి చైర్మన్ ఉప్పులేటి దేవిప్రసాద్, మాజీ ఐఎఎస్ అధికారి మూర్తి పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగ పరిరక్షణకు హక్కుల కోసం సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మాలల ఐక్యంగా సమావేశాలు ఏర్పాటు చేయాలని సూచించారు. దీనిలో జాతీయ నాయకులు తుమ్మల తాతారావు, మారాజు జెడ్పిటిసి కొల్లం రత్నం, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు గుర్రం రామారావు, రిపబ్లికన్ పార్టీ నాయకు కోణాల లాజరు, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఐఎఎస్ అధికారి మూర్తి

In the Court of the Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada
A.A.C.F. No. 80 of 2022

Between:
M/s. Margadarsi Chit Fund Private Limited (Formerly known as Margadarsi Chit Fund Ltd), Amalapuram Branch, Represented by its Foreman/ Branch Manager ...*Disputant*
AND
Sri. A.V.R.Krishna Rao and Others ...*Opponents*

Opponent No-1: Adabala Venkata Rama Krishna Rao, S/o. A.Venkateswara Rao, Hindu, 34 years, Prop: M/s. Saanvika Agencies, Near Magic Wings, Opp: Victory Bazar, Amalapuram, R/o. D.No. 1-281, Nandampudi, Ambajipeta Mandal, Dr. B.R.A.Konaseema District.

పై నెంబరు డిస్ప్యూట్‌లో డిస్ప్యూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ. 14,02,640/-లు** కొరకు దావా దాఖలు చేసియున్నారు. 1వ అపోనెంట్ అయిన మీ యొక్క హాజరు నిమిత్తం ది. 07-2-2025వ తేదీకి వాయిదా అయివున్నది. కావున పై నంబరు డిస్ప్యూట్‌లో ఆక్షేపణలు ఉన్న యెడల ఆరోజు అనగా **ది. 07-2-2025వ తేదీన ఉదయం గం|| 11.00 ని||లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్ ఆఫీసు, కాకినాడ వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

Amalapuram
Date: 27-12-2024

By Order of Deputy Registrar of Chits
KAKINADA

మృతుల కుటుంబాలకు పరామర్శ

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ఒకే కుటుంబంలో ముగ్గురు మృతి చెందడం దురదృష్టకరమైన సంఘటన అని ప్రత్తిపాడు ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ అన్నారు. గత ఆదివారం హైదరాబాదులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎర్రవరానికి చెందిన సాగి సత్యనారాయణ కుటుంబంలోని ముగ్గురు మృతి చెందారు. దీంతో గురువారం సత్యనారాయణ కుటుంబాన్ని ఎంఎల్ఎ పరామర్శించారు. ప్రభుత్వం నుంచి వారికి అందాల్సిన సాయం వెంటనే అందేలా కృషి చేస్తానని ఎంఎల్ఎ ఆ కుటుంబానికి హామీ ఇచ్చారు. ఎంఎల్ఎ వెంట ఎంపిపి గొల్లపల్లి బుజ్జి, బస ప్రసాద్, మైరాల కనకారావు ఉన్నారు.

వాడపల్లిలో పటిష్ట బందోబస్తు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్పి బి.కృష్ణారావు అన్నారు. గురువారం రాత్రి ఆయన వాడపల్లి వెంకన్న ఆలయానికి ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయ డిసి నల్లం చక్రధర రావుతో ఏర్పాట్లు పరిశీలించారు. ఆయన వెంట కొత్తపేట డిఎస్‌పి వై.గోవిందరావు, రూరల్ సిఐ సిహెచ్.విద్యాసాగర్, ఎస్ఐ ఎస్ రాము ఉన్నారు.

సర్టిఫికెట్స్, చెక్కులు పోయినవి

డా|| బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలం, పులిదిండి గ్రామానికి చెందిన కె.వి సుబ్బరాజు అను నేను ది. 06-01-25వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు పులిదిండి మా ఇంటి వద్ద నుండి రావులపాలెం వెళుతుండగా మార్గం మధ్యలో బ్యాగ్‌లో ఉన్న నా 10th, inter, డిగ్రీ మరియు ఐసీఐసీఐ బ్యాంక్ Cheaques No. 806390 to 806399 and 800301 to 800350, Ing బ్యాంకు 119000 to 119025, Dhanalaxmi Bank 680591 to 680610 నెంబరు గల చెక్కులు మరియు ఒరిజినల్ సర్టిఫికెట్స్ మార్గం మధ్యలో పడిపోయినవి. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింద అడ్రస్‌కి అందజేయగలరు.

కె.వి.సుబ్బరాజు
D.No. 1-69-1/3, Pulidindhi Village,
Atreyapuram Mandalam,
Dr. B.R.Ambedhkar Konasema District
Cell: +917671804677

ప్రకటన

మహారాజశ్రీ 2వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
డివిసి నెం.14/2022

బిట్వీన్:
అప్లికెంటు: తిరుమళ్ళ లక్ష్మి కుమారి వగైరా
మరియు
రెస్పాండెంటు: తిరుమళ్ళ రంజిత్ కుమార్ వగైరా
1 వ రెస్పాండెంట్:

తిరుమళ్ళ రంజిత్ కుమార్, తండ్రి: గౌతు మునేశ్వర రావు, డి.నెం. 1-34, అట్లపాడు, నిడదవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ మీ భార్య మరియు పిల్లలు మీ పై నను మరియు మీ కుటుంబ సభ్యులు వగైరాలు పైన పై కోర్టులో దాఖలు చేసిన పై నెంబరు కేసులో శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము 1వ రెస్పాండెంట్ అయిన మీకు ఎన్నిసార్లు నోటీస్లు పంపించిననూ అమలు జరగని కారణముగా Substitute of Service ద్వారా నోటీసులు అమలు నిమ్మిత్తము ది.27.01.2025 సం.రం.తేదీనకు వాయిదా వేసినారు. కావున మీరు ఆరోజు ఉదయము గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

//బై ఆర్డర్//

కొండూరి అనంతపద్మనాభం,
ఇందుకూరి వెంకట నరసింహరాజు,
పిటీషనరు తరపు న్యాయవాదులు

ది.09.01.2025

ప్రకటన

నా క్లయింట్ అంజూరి హంసలేఖ, తండ్రి : శ్రీనివాసరావు వారి సంజాయిషీ మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, ఈ దిగువ షెడ్యూల్ ఆస్తికి సంబంధిత యాజమాన్య బదిలీలు ద.నెం.లు 6078/1996, 82/2007 అన్ రిజిస్టర్డ్ వీలునామా తేది : 19-9-2013లుగా జరిగినది. అయితే అమ్మకపుదారు అయిన మాసాబత్తుల సూర్యప్రకాష్ S/o లేటు శ్రీరామమూర్తి మాత్రమే పూర్తి యాజమాన్య హక్కులు కలిగి సదరు అమ్మకం చేయునదిగా తెలియజేయుచున్నారు. **షెడ్యూల్ ఆస్తి వివరాలు :** తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుత కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, సర్పవరం యస్.ఆర్.ఓ., రమణయ్యపేట గ్రామ పంచాయతీ, సర్వే నెం. 294, డోర్ నెం. 10-198, ఆర్‌సిసి డాబా, 66 అదరపు గజాలకు హద్దులు : తూర్పు : రోడ్డు, పడమర : ఇడబ్ల్యుస్ హౌస్ నెం. 44, ఉత్తరం : ఇడబ్ల్యుస్ హౌస్ నెం. 50, దక్షిణం : ఇడబ్ల్యుస్ హౌస్ నెం. 48 ద్వారా నా క్లయింట్ అంజూరి హంసలేఖ గారు ఏయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు నందు గృహరుణం పొందుతున్నారు. కావున సదరు ఆస్తిపై ఎవరికైనా ఏ విధమైన అభ్యంతరాలు వున్న యెడల ఏడు దినముల లోగా ఈ నా/మా సంతకందారుని అడ్రస్‌కి లిఖిత పూర్వకంగా తెలియజేయగలరు. లేనియెడల ఎవరికి ఏ విధమైన అభ్యంతరాలు లేవని భావించి లోను పొందుట జరుగును. గడువు తర్వాత ఏ విధమైన క్లెయిమ్‌లు, అభ్యంతరాలు మా క్లయింట్ లేదా రుణదాతను గాని ఏ విధమైన స్థిరపరచజాలవని యావన్మందికి తెలియ జేస్తున్నాను.

ఇట్లు
కె.సర్వేశ్వరరావు,
కె.అలేఖ్య,
న్యాయవాదులు,
డోర్ నెం. 14-482, భగత్‌సింగ్ నగర్,
యన్‌టిఆర్ బస్టాప్ ప్రక్కన, యనమలకుదురు.
విజయవాడ. ఫోన్ : 95818 73334.

ప్రకటన

నా క్లయింట్ కంచెర్ల వినోద్‌కుమార్ తండ్రి : రాందాసునాయుడు వారి సంజాయిషీ మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, ఈ దిగువ షెడ్యూల్ ఆస్తికి సంబంధిత యాజమాన్య బదిలీలు ద.నెం.లు 53431/2024, 955/2023, 9720/2020, 6730/2020, 329/2019, 8829/2018, 7923/2017 గా జరిగినది. అయితే అమ్మకపుదారు అయిన మేడికొండ కిరణ్‌కుమార్ తండ్రి : లాజరు మాత్రమే పూర్తి యాజమాన్య హక్కులు కలిగి సదరు అమ్మకం చేయునదిగా తెలియజేయుచున్నారు. **షెడ్యూల్ ఆస్తి వివరాలు :** పూర్వపు తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుత కాకినాడ జిల్లా, కరప మండలం, కాకినాడు రిజిస్ట్రారులో చేరిన, నడకుదురు గ్రామం, సర్వే నెం. 60/3, 60/2, ప్లాట్ నెం. 58 & 59లలో 128 చదరపు గజాలలో గల డాబా మద్దులు : తూర్పు : ప్లాట్‌నెం. 92, 93, పడమర : రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 59, దక్షిణం : ప్లాట్ నెం. 58 ద్వారా నా క్లయింట్ కంచెర్ల వినోద్‌కుమార్ గారు ఏయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు నందు గృహరుణం పొందుతున్నారు. కావున సదరు ఆస్తిపై ఎవరికైనా ఏ విధమైన అభ్యంతరాలు వున్న యెడల ఏడు దినముల లోగా ఈ నా/మా సంతకందారుని అడ్రస్‌కి లిఖిత పూర్వకంగా తెలియ జేయగలరు. లేనియెడల ఎవరికి ఏ విధమైన అభ్యంతరాలు లేవని భావించి లోను పొందుట జరుగును. గడువు తర్వాత ఏ విధమైన క్లెయిమ్‌లు, అభ్యంతరాలు మా క్లయింట్ లేదా రుణదాతను గాని ఏ విధమైన స్థిరపరచజాలవని యావన్మందికి తెలియ జేస్తున్నాను.

ఇట్లు
కె.సర్వేశ్వరరావు,
కె.అలేఖ్య,
న్యాయవాదులు,
డోర్ నెం. 14-482, భగత్‌సింగ్ నగర్,
యన్‌టిఆర్ బస్టాప్ ప్రక్కన, యనమలకుదురు.
విజయవాడ. ఫోన్ : 95818 73334.

లైంగిక వేధింపుల నివారణకు కృషి

ప్రజాశక్తి - సామర్లకోట

శిక్షణలో అవగాహన కల్పిస్తున్న ఎంపిడిఒ

పసి పిల్లలపై లైంగిక వేధింపులు నివారించే దిశగా పడాల ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న 'స్వేచ్ఛ ఫర్ లిటిల్ బర్డ్స్' కార్యక్రమం గురువారం ఎంపిడిఒ కె.హిమ మహేశ్వరి, ఎంఇఒ వై.శివరామకృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. హెచ్ఎంలకు ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ-1 వై.శివరామ కృష్ణయ్య, ఎంపిడిఒ కాదా హిమ మహేశ్వరి మాట్లాడుతూ జిల్లా కలక్టర్ షాన్ మోహన్ ద్వారా ప్రారంభించిన ఈ కార్యక్రమంలో భాగంగా 2 నుండి 7 తరగతుల పిల్లలకు, ప్రైవేట్ పార్ట్స్, సేఫ్ టచ్, అన్ సేఫ్ టచ్, సేఫ్టీ రూల్స్, పోక్సో యాక్ట్, ఇంటర్నెట్ సేఫ్టీ వంటి విషయాలు, పర్సనల్ సేఫ్టీ ఎడ్యుకేషన్ అనే మాడ్యూల్ ద్వారా అవగాహన కల్పించినట్టు తెలిపారు.

ఫంక్షన్ హాల్ ప్రారంభం

బిక్కవోలు : ఉల్లపల్లిలో రూ.48 లక్షలతో నిర్మించిన ఫంక్షన్ హాల్‌ను అనపర్తి ఎంఎల్ఎ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎంఎల్ఎ మాట్లాడుతూ సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన ఈ ఫంక్షన్ హాల్ గ్రామంలోని ప్రజలందరికీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అనంతరం ఒక వార్డ్ సభ్యునితో పాటూ 20 మంది వైసిపి కార్యకర్తలు ఎంఎలఎ సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

In the Court of the Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada
A.A.C.F. No. 227 of 2021

Between:
M/s. Margadarsi Chit Fund Private Limited (Formerly known as Margadarsi Chit Fund Ltd), Amalapuram Branch, Represented by its Foreman/ Branch Manager ...*Disputant*
AND
Sri. Ch.Srinivas and Others ...*Opponents*

Opponent No-5: Basava Kishore Simhadri, S/o. B.Nanda Gopala Rao, Hindu, 42 years, Prawn Culture, R/o. D.No. 1-119/1, Munipalli, Chinagadavilli, Uppalaguptam Mandal, Dr. B.R.A.Konaseema District.

పై నెంబరు డిస్ప్యూట్‌లో డిస్ప్యూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ. 76,120/-లు** కొరకు దావా దాఖలు చేసియున్నారు. 5వ అపోనెంట్ అయిన మీ యొక్క హాజరు నిమిత్తం ది. 07-2-2025వ తేదీకి వాయిదా అయివున్నది. కావున పై నంబరు డిస్ప్యూట్‌లో ఆక్షేపణలు ఉన్న యెడల ఆరోజు అనగా **ది. 07-2-2025వ తేదీన ఉదయం గం|| 11.00 ని||లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్ ఆఫీసు, కాకినాడ వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

Amalapuram
Date: 27-12-2024

By Order of Deputy Registrar of Chits
KAKINADA

In the Court of the Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada
A.A.C.F. No. 148 of 2021

Between:
M/s. Margadarsi Chit Fund Private Limited (Formerly known as Margadarsi Chit Fund Ltd), Amalapuram Branch, Represented by its Foreman/ Branch Manager ...*Disputant*
AND
Sri. G.Seshumani and Others ...*Opponents*

Opponent No-3: Gella Satish Kumar, S/o. G.Satyanarayana, Hindu, 40 years, Electrical Technician, Arvin Encon Ltd., ONGC HPHT Asset, Beach Road, Kakinada, Kakinada District, R/o. D.No. 1-130, Gellavari Street, Prakasam Street ending, Amalapuram, Dr. B.R.A.Konaseema District.

పై నెంబరు డిస్ప్యూట్‌లో డిస్ప్యూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ. 34,284/-లు** కొరకు దావా దాఖలు చేసియున్నారు. 3వ అపోనెంట్ అయిన మీ యొక్క హాజరు నిమిత్తం ది. 07-2-2025వ తేదీకి వాయిదా అయివున్నది. కావున పై నంబరు డిస్ప్యూట్‌లో ఆక్షేపణలు ఉన్న యెడల ఆరోజు అనగా **ది. 07-2-2025వ తేదీన ఉదయం గం|| 11.00 ని||లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్ ఆఫీసు, కాకినాడ వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

Amalapuram
Date: 27-12-2024

By Order of Deputy Registrar of Chits
KAKINADA

In the Court of the Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada
A.A.C.F. No. 75 of 2022

Between:
M/s. Margadarsi Chit Fund Private Limited (Formerly known as Margadarsi Chit Fund Ltd), Amalapuram Branch, Represented by its Foreman/ Branch Manager ...*Disputant*
AND
Sri. Pechetti Naga Satyanarayan and Others ...*Opponents*

Opponent No-1: Pechetti Naga Satyanarayan, S/o. P.Venkateswara Rao, Hindu, 36 years, Coconut Business, R/o. D.No. 4-20/1, Ramalayam Street, Bhatnavilli, Amalapuram Mandal, Dr. B.R.A.Konaseema District.

Opponent No-2: Pechetti Satyavathi, W/o. P.Naga Satyanarayana, Hindu, 26 years, R/o. D.No. 4-20/1, Ramalayam Street, Bhatnavilli, Amalapuram Mandal, Dr. B.R.A.Konaseema District.

పై నెంబరు డిస్ప్యూట్‌లో డిస్ప్యూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ. 86,383/-లు** కొరకు దావా దాఖలు చేసియున్నారు. 1 మరియు 2వ అపోనెంట్‌లు అయిన మీ యొక్క హాజరు నిమిత్తం ది. 07-2-2025వ తేదీకి వాయిదా అయివున్నది. కావున పై నంబరు డిస్ప్యూట్‌లో ఆక్షేపణలు ఉన్న యెడల ఆరోజు అనగా **ది. 07-2-2025వ తేదీన ఉదయం గం|| 11.00 ని||లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్ ఆఫీసు, కాకినాడ వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

Amalapuram
Date: 27-12-2024

By Order of Deputy Registrar of Chits
KAKINADA

మహారాజశ్రీ పెద్దాపురం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఒ.ఎస్. నెం. 109/2016 ఇన్
ఐ.ఎ. నెం. 379/2023

బిట్వీన్:
గద్దే వరలక్ష్మి **-వాది**
మరియు
చావా లక్ష్మి (డైడ్), వగైరా **-ప్రతివాదులు**

ఆర్-5: నల్లూరి ధనలక్ష్మి, భర్త: తెలియదు, వయస్సు 43 సం||లు, గోలివారి వీధి, పెద్దాపురం
ఆర్-10: పశిల శ్రీనివాస్, తండ్రి: లేటు సత్యనారాయణ, వయస్సు 25 సం||లు, డోర్ నెం. 1-139, కాకర్ల వారి వీధి, వాడపల్లి, పశ్చిమగోదావరి జిల్లా.
ఆర్-11: పశిల జగదీష్‌కుమార్, తండ్రి: లేటు సత్యనారాయణ, వయస్సు 23 సం||లు, డోర్ నెం. 1-139, కాకర్ల వారి వీధి, వాడపల్లి, పశ్చిమగోదావరి జిల్లా.

పై నెంబరు దావాలో మొదటి ప్రతివాది చనిపోయిన కారణంగా వారసులుగా మిమ్ములను చేర్పించమని కోరుతూ వాది పిటీషను దాఖలు చేయగా 490 రోజులు Delay Condone చేయుటకు సదరు పిటీషనులో కోర్టు వారు ఎన్నిసార్లు మీకు నోటీసులు పంపినా మీరు తీసుకొనక కాలయాపన చేస్తున్నందున మీకు సదరు పిటీషనుపై నోటీసు శ్రీ కోర్టు వారు ఆర్డరు ప్రకారము ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. సదరు పిటీషనుపై మీకు ఎటువంటి అభ్యంతరములు ఉన్న స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని **ది. 21-01-2025వ తేదీన ఉదయం గం|| 10.30 ని||లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై తెలియజేయవలెను. లేనిచో మీ పరోక్షమున పిటీషన్ కోర్టు వారు తీర్మానించుదురని తెలియజేయడమైనది.

సిహెచ్.కనక దుర్గారావు
సిహెచ్.చంద్రశేఖర్, అడ్వకేట్స్,
డోర్ నెం. 16-10-16, కబాడి వీధి
పెద్దాపురం-533437, కాకినాడ జిల్లా

మహారాజశ్రీ పెద్దాపురం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఒ.ఎస్. నెం. 109/2016 ఇన్
ఐ.ఎ. నెం. 380/2023

బిట్వీన్:
గద్దే వరలక్ష్మి **-వాది**
మరియు
చావా లక్ష్మి (డైడ్), వగైరా **-ప్రతివాదులు**

ఆర్-5: నల్లూరి ధనలక్ష్మి, భర్త: తెలియదు, వయస్సు 43 సం||లు, గోలివారి వీధి, పెద్దాపురం
ఆర్-10: పశిల శ్రీనివాస్, తండ్రి: లేటు సత్యనారాయణ, వయస్సు 25 సం||లు, డోర్ నెం. 1-139, కాకర్ల వారి వీధి, వాడపల్లి, పశ్చిమగోదావరి జిల్లా.
ఆర్-11: పశిల జగదీష్‌కుమార్, తండ్రి: లేటు సత్యనారాయణ, వయస్సు 23 సం||లు, డోర్ నెం. 1-139, కాకర్ల వారి వీధి, వాడపల్లి, పశ్చిమగోదావరి జిల్లా.

పై నెంబరు దావాలో మొదటి ప్రతివాది చనిపోయిన కారణంగా వారసులుగా మిమ్ములను చేర్పించమని కోరుతూ వాది పిటీషను దాఖలు చేయగా 490 రోజులు Delay Condone చేయుటకు సదరు పిటీషనులో కోర్టు వారు ఎన్నిసార్లు మీకు నోటీసులు పంపినా మీరు తీసుకొనక కాలయాపన చేస్తున్నందున మీకు సదరు పిటీషనుపై నోటీసు శ్రీ కోర్టు వారు ఆర్డరు ప్రకారము ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. సదరు పిటీషనుపై మీకు ఎటువంటి అభ్యంతరములు ఉన్న స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని **ది. 21-01-2025వ తేదీన ఉదయం గం|| 10.30 ని||లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై తెలియజేయవలెను. లేనిచో మీ పరోక్షమున పిటీషన్ కోర్టు వారు తీర్మానించుదురని తెలియజేయడమైనది.

సిహెచ్.కనక దుర్గారావు
సిహెచ్.చంద్రశేఖర్, అడ్వకేట్స్,
డోర్ నెం. 16-10-16, కబాడి వీధి
పెద్దాపురం-533437, కాకినాడ జిల్లా

మహారాజశ్రీ పెద్దాపురం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఒ.ఎస్. నెం. 109/2016 ఇన్
ఐ.ఎ. నెం. 381/2023

బిట్వీన్:
గద్దే వరలక్ష్మి **-వాది**
మరియు
చావా లక్ష్మి (డైడ్), వగైరా **-ప్రతివాదులు**

ఆర్-5: నల్లూరి ధనలక్ష్మి, భర్త: తెలియదు, వయస్సు 43 సం||లు, గోలివారి వీధి, పెద్దాపురం
ఆర్-10: పశిల శ్రీనివాస్, తండ్రి: లేటు సత్యనారాయణ, వయస్సు 25 సం||లు, డోర్ నెం. 1-139, కాకర్ల వారి వీధి, వాడపల్లి, పశ్చిమగోదావరి జిల్లా.
ఆర్-11: పశిల జగదీష్‌కుమార్, తండ్రి: లేటు సత్యనారాయణ, వయస్సు 23 సం||లు, డోర్ నెం. 1-139, కాకర్ల వారి వీధి, వాడపల్లి, పశ్చిమగోదావరి జిల్లా.

పై నెంబరు దావాలో మొదటి ప్రతివాది చనిపోయిన కారణంగా వారసులుగా మిమ్ములను చేర్పించమని కోరుతూ వాది పిటీషను దాఖలు చేయగా 490 రోజులు Delay Condone చేయుటకు సదరు పిటీషనులో కోర్టు వారు ఎన్నిసార్లు మీకు నోటీసులు పంపినా మీరు తీసుకొనక కాలయాపన చేస్తున్నందున మీకు సదరు పిటీషనుపై నోటీసు శ్రీ కోర్టు వారు ఆర్డరు ప్రకారము ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. సదరు పిటీషనుపై మీకు ఎటువంటి అభ్యంతరములు ఉన్న స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని **ది. 21-01-2025వ తేదీన ఉదయం గం|| 10.30 ని||లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై తెలియజేయవలెను. లేనిచో మీ పరోక్షమున పిటీషన్ కోర్టు వారు తీర్మానించుదురని తెలియజేయడమైనది.

సిహెచ్.కనక దుర్గారావు
సిహెచ్.చంద్రశేఖర్, అడ్వకేట్స్,
డోర్ నెం. 16-10-16, కబాడి వీధి
పెద్దాపురం-533437, కాకినాడ జిల్లా